## అన్నమయ్య జిల్లాలో 44 లక్షలు విలువ చేసే మొబైళ్లు రికవరి

తక్కువ ధరకు వస్తాయని మొబైళ్లు కొంటే జైలుకే డిఎస్పి విఎన్కె చైతన్య




# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కడప శనివారం 2, డిసెంబర్ 2023


## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్‌డే

### - జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

కడప క్రైం, డిసెంబరు 1, ప్రభాతవార్త: పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవెన్స్‌డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు, ఆయా విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది బదిలీలు, వ్యక్తిగత స్పౌస్, చిల్డ్రన్స్, మెడికల్ సమస్యల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. సిబ్బంది యొక్క ఫిర్యాదుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత జిల్లా పోలలీసు కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## జిల్లా వవ్యాప్తంగా 2, 3 తేదీల్లో పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలు

- జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్
- చేర్పులు, తొలగింపుల ఓటర్ల జాబితా రాజకీయ పార్టీలకు ఇవ్వాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా



రాయచోటి, డిసెంబరు 1, ప్రభాతవార్త: ఈనెల 2, 3 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలపై ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు గిరీష పీఎస్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నఉంచి ముసాయిదా ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ముసాయిదా ప్రచురణ నుంచి నేటి వరకు పెండింగ్‌లో ఉన్న ఫారంలు 18, 19 యువ ఓటర్ల నమోదు, అనామిలిస్ పెండింగ్ ముసాయిదా జాబితాలో ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు రాజకీయ పార్టీల ఫిర్యాదులు పెండింగ్, ఎపిక్ కారడ్డుల జనరేషన్, పంపిణీ పీఎస్ఈలు, డీఎస్ఈలు, నోడల్ అధికారుల నియామకం, ఓటర్ల జాబితాపై మీడియాలో వచ్చిన అంశాలలో తీసుకున్న చర్యలు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరుతో పాటు జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఎస్డీఈసీ శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందిన రాయచోటి మున్సిపాలిటీ అభివృద్ధి

### - సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి రూరల్, డిసెంబరు 1, ప్రభాతవార్త: పూర్తి స్థాయిలో అన్ని విధాలా అభివృద్ధి చెందిన ఏ పట్టణానికి తీసిపోని విధంగా రాయచోటి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ అధికారులు, సచివాలయ ఆనిమేట్ల సమీక్షా సమావేశాన్ని మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషాతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎప్పుడు జరగనంత అభివృద్ధి రాయచోటి పట్టణంలో జరుగుతోందన్నారు. నీళ్ల ట్యాంకర్ల కోసం కొట్లాటలు జరిగే పరిస్థితుల నుంచి మూడు, నాలుగు రోజులకొకసారి వచ్చే తాగునీరు సరఫరా అవుతుండేదని ఆరు నెలల కాలంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. పనుల పురోగతిని సమీక్షించారు. గడప గడపకు కార్యక్రమంలో వచ్చిన వినతుల మేరకు అభివృద్ధి పనులు పూర్తి అవుతుండడంపై ప్రజల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, డీఈ సుధాకర్ నాయక్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, ఏఈ కృష్ణారెడ్డి, సుబ్బరాయుడు, షబ్బీర్, మురికినాటి వెంకటరామిరెడ్డి, శ్రీనివాసరాజు, రియాజ్, పట్టణ కన్వీనర్ రియాజుర్, రెహమాన్, నాసీర్, అన్నా సలీం తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన పారిశుద్ధ్యం, ప్రధాన లక్ష్యం

ప్రజల సహకారంతోనే మెరుగైన పారిశుద్ధ్యం సాధ్యం

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు డిసెంబర్ 1 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలో మెరుగైన పారిశుధ్యం అందించేందుకు అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో పారిశుద్ధ్య వ్యవస్థ లోపాలను అధిగమించి ప్రజల సహకారంతో మెరుగైన పారిశుద్ధ్యాన్ని సాధించి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గాంధీ పార్క్ లో పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు పారిశుద్ధ్య అధికారులు కౌన్సిలర్లు సచివాలయ పారిశుద్ధ్య సెక్రటరీలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మెరుగైన పారిశుధ్యం అందించాలంటే పారిశుద్ధ్య వ్యవస్థలోని లోపాలను అధిగమించాలని తెలిపారు. పట్టణంలో 48 వేల ఇల్లు ఉన్నాయని అందుకు తగినంత పారిశుద్ధ్య కార్మికులను వెంటనే తీసుకోవాలని సూచించారు వారానికి ఒకసారి కాకుండా రెండు మూడు సార్లు ఫాగింగు స్ప్రేయింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు దానికి సంబంధించిన సాగింగ్ మిషన్లను స్ప్రేయింగ్ మిషన్లను కొనుగోలు చేయాలని ఆదేశించారు పట్టణంలో ప్లాస్టిక్ నియంత్రించాల్సిన అవసరం ఉందని వెంటనే ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే కౌన్సిలర్లు పారిశుధ్యం పై ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు చొరవచూపాల న్నారు. . ఆయిల్ బాల్స్ వేసే క్రమంలో నిబద్ద తతో నిర్ణయం తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాలలో ప్రజలు నేరుగా కాలువలలోకి మలవిసర్జనను పంపడంతో దోమల ఉత్పత్తుల పెరుగుతాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సెప్టిక్ ట్యాంకులు నిర్మించుకొని సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సచివాలయ పారిశుద్ధ్య సెక్రటరీలు కు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సచివాలయ పారిశుద్ధ్య సెక్రటరీలు సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల సహకారం లేనిది మెరుగైన పారిశుద్ధ్యం సాధ్యం కాదని తెలిపారు. పట్టణంలో పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఎంత ఖర్చైనా పెట్టేందుకు పాలకమండలి సిద్ధంగా ఉందన్నారు. కావలసిన నిధులను మంజూరు చేసే బాధ్యత పాలకమండలిదేనని తెలిపారు. పై సూచనలన్నీ అమలు పరచాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్ దే నని తెలిపారు. ఈ సమావేశ అనంతరం పట్టణంలో పారిశుద్ధ్య వ్యవస్థలో

## ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

### వైఏపి నీడ్స్ జగన్‌లో ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, డిసెంబర్ 1 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాలుగన్నరేళ్ళ పరిపాలనలో చేసిన అబివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆశీర్వదించాలంటూ ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే రూరల్ మండలంలోని కొండామ్రిపల్లె సచివాలయ పరిధిలో వైఏపినీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైకాపా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నవరత్నాల పేరుతో అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఇంటా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువు అవుతున్నాయన్నారు. అర్హులుగా ఉన్న వారందరికి జగనన్న పథకాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సచివాలయ పరిధిలో మంజూరైన పథకాలపై బోర్డులను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం కొండామ్రిపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం మున్సిపాలిటి పరిధిలోని 35వ వార్డులో వైఏపి నీడ్స్ జగన్‌కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజ సంపద మాజీ ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, వైస్ ఛైర్మెన్ జింకాచలపతి, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, కౌన్సిలర్లు ఎస్‌వి.రమణ, ఆర్‌వి.శివారెడ్డి, రామిశెట్టి శివయ్య, బేబివెల్‌కం చంద్రశేఖర్, మేస్త్రీ శ్రీనివాసులు, సచివాలయ ఉద్యోగులు, ఎండిఓ భానుప్రసాద్, వివిధశాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పీలేరు, డిసెంబరు 1 ప్రభాతవార్తః మండలంలోని తలపుల గ్రామ పంచాయతీ పరిధిలో రెడ్డెన్నగారిపల్లె, చిల్లావాండ్లపల్లె, కొందూరువారిపల్లె, అప్పిరెడ్డిగారిపల్లె, మల్లేశ్వరపురం, చెరువుకాడ ఇల్లు, రాజువారిపల్లె, మేళ్లచెరువు పంచాయతీ మిథులానగరం, మూలపల్లె గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివద్ధి సంక్షేమ పథకాలను చదివి వినిపించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు రాష్ట్రంలో కొనసాగాలంటే మళ్లీ జగనన్న సీఎం కావాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌ర్డ్డికే దక్కిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వచ్చిన సమస్యలను వివిధ శాఖల అధికారులకు చెప్పి సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించారు. గత ప్రభుత్వానికి , ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. గూడరేవుపల్లెలో 70 మంది లబ్దిదారులకు ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ రత్నశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, ఎన్‌వీ.చలపతి, సర్పంచిలు శిరీషా, సందీప్‌రెడ్డి, చిన్న కొండయ్య, ఎంపీటీసీలు వెంకటరామనాయుడు, కిరణ్‌కుమార్‌నాయుడు, నాయకులు మల్లికార్జునరెడ్డి, అమరనాథరెడి మస్తాన్, చక్రపాణిరెడ్డి, కేశవరెడ్డి, తిమ్మయ్య, అమరనాథ నాయుడు, ఆంజినేయులునాయుడు రెవెన్యూ,మండల అభివద్ధికార్యాలయం, వివిధ శాఖల అధికారులు తదితర మండల స్థాయి నాయకులు అధికారులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామవలంటీర్లు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డుమెంబర్లు,

## రాజంపేట అంగరంగవైభవంగా

# అయ్యప్పస్వామి గ్రామోత్సవం

### కేరళా 'కాంతారా' కళాకారుల విన్యాసాలు అద్భుతం



రాజంపేట అర్బన్, డిసెంబరు 1 ప్రభాతవార్త

రాజంపేట జాతీయ రహదారిపై వెలసిన అయ్యప్పస్వామి వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. తెల్లవారుజామునే గణపతి, సుబ్రమణ్యంస్వామి, అయ్యప్ప, అన్నపూర్ణదేవిలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను అయ్యప్ప చైతన్యరథంపై మేళతాళాలతో అలంకరించారు. పూజా కలశాలతో కన్యస్వాములు గ్రామోత్సవానికి నాంది పలికారు. కేరళా నుంచి వచ్చిన కాంతారా కళాకారులు తమ అద్భుత విన్యాసాలను ప్రదర్శించారు. నరసింహస్వామి హిరణ్యకశకుడు పేగులు తీసే విన్యాసాన్ని, అయ్యప్ప మహిషిని సంహరించే విన్యాసాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. గ్రామోత్సవంలో కావలి కోలాటం కళాకారులు కోలాటాన్ని ప్రజలను ఆకట్టుకునేలా ప్రదర్శించారు. పాతబస్టాండులో గ్రామోత్సవంలో భాగంగా పెద్దఎత్తున బాణాసంచ పేల్చారు. అయ్యప్ప గ్రామోత్సవంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, ఎంప్రెడా ఎండి ఆకేపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొని అభిషేక పూజలు చేశారు. అయ్యప్ప మండల పూజ శాశ్వత అన్నదాన కార్యక్రమానికి ఆకేపాటి విక్రమ్ లక్షా 16 వేలు, కెటి మైన్స్ అధినేత ములక్కాయల మధురెడ్డి 25 వేలు అందజేశారు. మధ్యాహ్నం, రాత్రి అయ్యప్పలకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పాల ప్రకాష్, కార్యదర్శి ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి, కోశాధికారి దాము ఆచారి, ఆలయ గురుస్వామి సత్యనారాయణ, ఉప కార్యదర్శి నాగరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఆదినారాయణ, ఎం.సుధాకర్, గౌరవాధ్యక్షులు కృష్ణయ్యనాయుడు, చంద్రమౌళి గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా విధులు కొనసాగిస్తున్న

# గ్రీన్ అంబాసిడర్స్

### జగనన్న సురక్షతో కంటి ఆపరేషన్ అయినా జీతాలు రాలేదని అవేధన

వీరబల్లి,డిసెంబర్01,ప్రభాత వార్త: వీరబల్లి మందల కేంద్రంలో పని చేస్తున్న గ్రీన్ అంబాసిడర్స్ ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా విధులను నిర్వహిస్తున్నారు. ఇటీవల జగనన్న ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమములో ఈ గ్రీన్ అంబిసిడర్లు కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య పరీక్షల్లో డాక్టర్లు కండ్లు ఆపరేషన్ చేయించుకోవాలని సూచించారు. వారి సలహామేరకు జగనన్న ఇచ్చిన ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా కంటి ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. అయినా ఈ గ్రీన్ అంబాసిడర్లు మాత్రం తమ విధులను కొనసాగిస్తున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమము ద్వారా కండ్లు ఆపరేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. అయితే విధులకు గైర్హాజరు కాకుండా తమ విధులను నిర్వహిస్తున్నప్పటికీ జీతాలు రాలేదని తమ బాధను వ్యక్తం చేసారు. కనీసం ఆరోగ్య అవసరాలు కూడా సూపించుకోవడానికి జీతాలు రాకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు పేర్కొన్నారు.



## ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం




**లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ఏకలవ్య ఫౌండేషన్ సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో నిర్వహించిన వ్యాసరచన, గ్రామాల సర్వే, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గురించి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన 9, 10 తరగతుల విద్యార్థులు ప్రతిభ చాటారు. వారికి ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారుఈకార్యక్రమంలోఅధ్యాపకులు నిత్యపూజయ్య, సుధాకర్, విజయ్, విజయకుమార్‌జ మ్రుద్వేగం, సుమి యా, అరుణకుమారి, ప్రసాద్, రాజేశ్వరి, భారతి, సుధీర్, పీడీ సోమశేఖర్ నాయక్, శ్రీనివాసులు, రసూల్, శ్రీకలతదితరులు పాల్గొన్నారు.

## చౌకదుకాణాలకు సకాలంలో సరుకులు అందించాలి - పౌరసరఫరాల శాఖ



## మేనేజర్ శివరామమూర్తి

**లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పౌరసరఫరాల శాఖ గోదాము ను శుక్రవారం అన్నమయ్య జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ పి.శివరామమూర్తి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌకదుకాణాలకు సరఫరా చేయు నిత్యావసర వస్తువులను పరిశీలించారు. నాణ్యమైన సరుకులను చౌక దుకాణాలకు సకాలంలో పంపిణీ చేయాలని గోదాం ఇన్‌ఛార్జి మల్లికార్జున బాబును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోదాం ఇన్‌ఛార్జి మల్లికార్జున బాబు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీపీఎంవోగా బాధ్యతలు చేపట్టిన డా.రియాజ్ బేగ్



**రాయచోటి, డిసెంబరు 1, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా నూతన డీపీఎంవోగా డా. రియాజ్ బేగ్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు డా.రియాజ్‌బేగ్ ప్రస్తుతం రాయచోటి పీపీయూనిట్ వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఉన్న డీపీఎంవో ఇటీవల డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత డీపీఎంఒ అన్నమయ్య జిల్లా అధికారిగా డా.రియాజ్బఏగ్‌ను జాతీయ ఆరోగ్యమిషన్ డైరెక్టర్ మరియు కమిషనర్ నియమించారు. ఈ సందర్భంగా ఆయనను హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్ రఫీ, డీసీ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.లోకవర్ధన్, డీఎస్ఎంవో డా.విష్ణువర్ధన్‌రెడ్డి, ఏవో డా.మధుసూదన్‌రెడ్డి, డీఐఒ డా.ఉషశ్రీ, అదనపుడీఎంహెచ్‌వోడా.శైలజ, డీఎంహెచ వో డా.కొండయ్య, సిబ్బంది అభినందించారు.

## బసిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి



**రాయచోటి, డిసెంబరు 1, ప్రభాతవార్త** : రాయచోటి పట్టణం మదనపల్లి రోడ్డులో నివాసమున్న రామాపురం మండలం కుమ్మరపల్లె పంచాయతీ బసిరెడ్డిగారిపల్లెకు చెందిన బసిరెడ్డిని రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బసిరెడ్డి ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట తెదేపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## తన భార్య కనిపించలేదని భర్త ఫిర్యాదు

**రామాపురం, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మండలంలోని సరస్వతిపల్లి గ్రామానికి చెందిన పెయ్యలదేవి(22) నవంబరు 30వ తేదీ అర్ధరాత్రి సమయం నుంచి తన భార్య కనపడలేదని శుక్రవారం భర్త పెయ్యల చిన్నరెడ్డయ్య రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

## రబీ సీజన్‌లో ఈ పంట నమోదు

**దువ్వూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రైతులు రబీ సీజన్‌కు గాను ఈ పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. రబీ సీజన్‌కు గాను ఆన్‌లైన్‌లో పంట నమోదు చేసుకునేందుకు వెబ్‌సైట్ ప్రారంభమైందని రైతు భరోసా కేంద్రానికి వెళ్లి ఆధార్, 1-బి, సెల్ నంబరు, పొలంలో వేసిన పంట నమోదు చేసుకోవాలన్నారు. దీనివల్ల ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా వచ్చే అవకాశం ఉందని పంట నమోదు చేసుకోకపోతే రావన్నారు. 15 గ్రామ సచివాలయ పరిధిలోని ఆర్బీకేలలో ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు.

## అవగాహనతోనే రక్షణ



**దువ్వూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ఎయిడ్స్ నివారణకు అవగాహనే రక్షణ అని దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు డా.సురేష్‌బాబు, డా.వికసితలు అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అపరిచిత వ్యక్తులతో శారీరక సంబంధం, కలుసిత రక్తమార్పిడి, సిరంజిల వల్ల వస్తుందన్నారు. సిబ్బంది హెచ్ఐవీని గురించి చర్చిద్దాం, సమాజాన్ని కాపాడుదాం, ఎయిడ్స్‌ను దూరం పెడదాం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి రాజగోపాల్, సూపర్‌వైజరు సువర్ణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ స్వామి విగ్రహ ప్రతిష్టకు జయచంద్రారెడ్డి



**తంబళ్లపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండలం బాలిరెడ్డిగారిపల్లె పంచాయతీ అక్కమ్మగారిపల్లి వద్ద మొరుసుకాపురెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముట్ర దాయాదులు నిర్మించిన నూతన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టకు ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి, కల్పన దంపతులు హాజరయ్యారు. ఈ దైవ కార్యక్రమానికి జయచంద్రారెడ్డి దంపతులుకు స్థానిక ప్రజలు పూలమాలలు, దుశ్శాలువాలతో సన్మానించారు. అనంతరం వారు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకించి తదుపరి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జయచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి పరోపకార ప్రవృత్తి కలిగి మన పూర్వీకుల సంస్కృతి, సంప్రదాయాలు గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో తరుగు శివారెడ్డి, ఎం.ఆంజనేయరెడ్డి, మంత్రి గిరిధర్‌రెడ్డి, మాజజీ సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, మామిడిగుంపుల ప్రభాకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఎర్రంరెడ్డి ముట్ర కృష్ణారెడ్డి, శ్రీరాములురెడ్డి, అప్పిరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, వాసుదేవరెడ్డి తదితర ముట్ర కుటుంబీకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మైదుకూరు రోడ్డులోని లింగాపురం క్రాస్ వద్ద శుక్రవారం అక్రమంగా మద్యం తీసుకెళ్లి వెళ్తున్న కందుల వీరారెడ్డిని అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్సైలు శివప్రసాద్, చిరంజీవిలు తెలిపారు. రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉత్తర్వుల మేరకు రాబడిన సమాచారంతో తమ సిబ్బందితో దాడులు నిర్వహించి అతన్ని అదుపులోకి తీసుకొన్నామని అతని వద్ద నుంచి 25 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం




**లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని శ్రీవెంకటేశ్వర ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కాలేజీలో ర్యాలీ నిర్వమించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ రామమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎయిడ్స్‌కు చికిత్స లేదని నివారణ ఒక్క మార్గమన్నారు. ఎన్ఎస్ఎస్ పీడీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా యువత ఎయిడ్స్ పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుని నియామకం



**దువ్వూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షునిగా దువ్వూరు మండలం పుల్లారెడ్డిపేటకు చెందిన ఓబుల్‌కొండారెడ్డిని ప్రభుత్వం నియమించినట్లు ఉత్తర్వులు అందాయని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. గతంలో ఈ పదవిలో కమలాపురం నియోజకవర్గానికి చెందిన ప్రసాద్‌రెడ్డి ఉండేవారు. ఆయన్ను ఇటీవల ప్రభుత్వం రాష్ట్ర ఉద్యాన సలహాదారుగా ఎంపిక చేశారు. ఆయన స్థానంలో ఈ పదవికి కానాల ఓబుల్‌కొండారెడ్డిని నియమించినట్లు తెలిపారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఓబుల్‌కొండారెడ్డి మాట్లాడుతూ సలహా మండలి అధ్యక్షునిగా జిల్లా రైతులకు తన వంతు సేవ చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన తనకు వచ్చినందుకు సహకరించిన ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామసచివాలయ వ్యవస్థతో అర్హులకు ఇంటివద్దకే సంక్షేమపథకాలు

**రాజుపాళెం, డిశంబరు01, ప్రభాతవార్త.** మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామసచిఆలయ వ్యవస్థ తో ప్రతి సేదవాడికి అర్హతే ప్రామాణంగా పార్టీలకు అతీతంగా వర్గబేధంలేకుండా ఏ నాయకుడి సిఫార్సు అవసరం రాకుండా అర్హులకు ఇంటికే సంక్షేమ పథకాలు చేరుతున్నాయని మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిదిలోని కొర్రపాడు గ్రామంలో శుక్రవారం మానమ్మకం నువ్వే జగనన్న, ఆంద్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలో అనే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు కూనపులి సుబ్బరత్నమ్మ, లక్ష్మీనారాయణరెడ్డి, ప్రతాపరెడ్డి, కమాల్‌బాష, శ్రీను, వెంకటరెడ్డి, శివనాగిరెడ్డి, గోవర్దన్‌రెడ్డి, గోనా వెంకటసుబ్బారెడ్డి, శివశంకర్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## సంపూర్ణారోగ్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యం;డా,మహేశ్వర్‌రెడ్డి




**గోపవరం, డిసెంబర్ 1 ప్రభాతవార్త;** సంపూర్ణారోగ్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యం అవుతుందని మండల వైధ్యాదికారి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. స్ధానిక ప్రభుత్వాసుపత్రికి సమీపాన ఉన్న చిన్న గోపవరంలో ఎయిడ్స్ వ్యాది దినాన్ని పునస్కరించుకొని ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాది పట్లా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇప్పటికే ఎయిడ్స్ వ్యాది నియత్రణలో ఉందన్నారు. ప్రభుత్వం అందించే ఉత్తమమైన ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలన్నారు. అదే విదంగా ఎయిడ్స్ వ్యాది నివారణ విషయాలపై ర్యాలీ కార్యక్రమంలో నినాదాలను చేసి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు మురళీకృష్ణ, మల్లికార్జునరెడ్డి, సిహెచ్ఓ గౌస్, సుబ్బారెడ్డి, సూపర్వైజర్ మల్లీశ్వరమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ గణేష్, ఫార్మసిస్టు నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాపై తప్పుడు ఆరోపణలు సరికాదు- బాధితుడు డా.పెంచలయ్య



**కడప వైద్యవిభాగం, డిసెంబరు 1, ప్రభాతవార్త:** నాపై సమాజానికి తప్పుడు సమాచారం చేస్తోందని రాజంపేట ఎంపీడీవోపై అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితుడు ఫిజియోథెరపీ డాక్టర్ పెంచలయ్య అన్నారు. వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడారు. రాజంపేట ఎంపీడీవో కార్యాలయంలోసమాచార కింద నా స్నేహితుడు నవీన్, నాగార్జునలు కలిసి ఎంపీడీవో కార్యాలయంకు వెళ్లడం జరిగిందన్నారు. సమాచార చట్టం కింద మేము అర్జీ పెట్టగా సరైన సమాచారం మాకు ఇవ్వకుండా మాపై తప్పుడు ప్రచారం చేస్తూందని ఆయన తెలిపారు. ఎవరైనా సమాచార హక్కు పెట్టి సమాచారం తీసుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. మాకు సమాచారం ఇవ్వకుండా రాజకీయ నాయకులు కొందరు ఫోన్ చేసి బెదిరిస్తున్నారని అలాగే తప్పుడుకేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. వారిపై జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

## శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డీడీఎంజీకేవై పథకం ద్వారా సీడప్ సౌజన్యంతో ఉన్నతి స్కీంలో భాగంగా ఉపాధి హామీ పథకంలో వంద దినాలు పూర్తి అయిన కుటుంబాలలోని 18 సంవత్సరాలు నుంచి 32 సంవత్సరాల యువతకు మరియు జిల్లాలోని నిరుద్యోగ గ్రామీణ యువతి ఉవకులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 9063082227 నంబరును సంప్రదించాలని కోరారు.

## ఘనంగా గురజాడ వర్ధంతి - కాంగ్రెస్ శ్రేణులు



కడప వైద్యవిభాగం, డిసెంబరు 1, ప్రభాతవార్త: కడప జిల్లా పార్టీ కార్యాలయంలో ఏపీ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ అధ్యక్షతన గురజాడ అప్పారావు 108వ వర్ధంతిని ఘనంగా జరిపారు. ప్రముఖ తెలుగు కవి, నాటక రచయిత, సంఘ సంస్కర్త 1862 సెప్టెంబరు 21న ఏపీలోని రాయవరంలో జన్మించిన ఆయన 19వ శతాబ్ది చివరల్లో 20వ శతాబ్ది ఆరంభంలో ఏపీ సామాజిక సాంస్కృతిక పునరుజ్జీవనోధ్యమంలో కీలక పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమాచార హక్కు చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటపాటి లక్ష్మయ్య, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోవూరు శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ రాజంపేట అసెంబ్లీ ప్రెసిడెంట్ అఖిల్, జిల్లా మహిళా నాయకురాలు నాగరాణి, గౌరీ, కాంగ్రెస్ నాయకులు సూరయ్యుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు ఓటరు నమోదుకు స్పెషల్ డ్రైవ్ క్యాంప్‌లు

కలికిరి, డిసెంబరు 1, ప్రభాతవార్త: మండంలోని 14 పంచాయతీల్లో ఈనెల 2, 3 తేదీల్లో అన్ని పోలింగ్ బూతుల వద్ద కొత్తగా ఓటరు నమోదుకు స్పెషల్ డ్రైవ్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ భాగ్యలత తెలిపారు. అన్ని బూతు కేంద్రాల వద్ద బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాలని తహసీల్దారు తెలిపారు. అదే విధంగా చనిపోయిన వారిని ఓటరు లిస్టు నుంచి తొలగించడం, ఓటరు లిస్టులో మార్పులు, చేర్పులు కూడా చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పంచాయతీల్లోని కొత్త ఓటర్లు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు కోరారు.

## అసలే ఆలయ భూములు దురాక్రమణ

### - చిరువ్యాపారులపై అక్రమదారులు దౌర్జన్యం



కలికిరి, డిసెంబరు 1, ప్రభాతవార్త: కలికిరి పంచాయతీలో ఉన్న చెన్నకేశవ స్వామి ఆలయ భూములను పలువురు అక్రమంగా ఆక్రమించుకొని భవనాలు కట్టి ప్రతి నెలా వేలాది రూపాయలు బాడుగలు తీసుకుంటున్నారు. ఆలయ భూములు కాపాడాల్సిన దేవాదాయశాఖాధికారులుఏమాత్రంపట్టించుకున్న పాపానపో లేదు. ఇప్పటికే వేలాది ఎకరాల భూమి అక్రమదారుల చేతుల్లో ఉంది. ఆలయ భూముల ముందు కొందరు చిరు వ్యాపారులు దుకానం పెట్టుకొని వ్యాపారం చేసుకుంటుండగా వారిపై ఆలయ భూములఉు ఆక్రమించుకున్న అక్రమదారులు దౌర్జన్యాలు చేస్తూ దుకాణాలు తొలగించాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఆలయ భూములు ఆక్రమణకు గురయ్యాయని గత కొద్ది సంవత్సరాల క్రితం అర్చకులు కోర్టులో కేసులు వేయడం కూడా జరిగింది. ఆ సమయంలో దేవాదాయశాఖాధికారులు తూతూ మంత్రంగా ఆలయ భూములు సర్వే చేసి చేతులు దులుపుకున్నారు. ఆలయ భూముల్లో ప్రతినిత్యం ఏదో ఒక చోట ఆక్రమణలకు గురవుతున్నా పట్టించుకున్న నాథుడు లేదు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఆలయ భూములు కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## నేడు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

### - మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథ్‌రెడ్డి



రామాపురం, డిసెంబరు 1, ప్రభాతవార్త: రాయచోటి పట్టణంలోని సాయి ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో శనివారం జరిగే మెగా జాబ్‌మేళాను అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి అన్నారు. స్థానిక వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోగా జాబ్ మేళాను మండలంలోని రాయచోటి నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రెస్కో ఛైర్మన్ కృష్ణారెడ్డి, మాజీఎంపీపీ జనార్ధన్‌రెడ్డి, ఆంజనేయరెడ్డి, సుకుమార్‌రెడ్డి, భక్తవత్సల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో హెల్త్‌కార్డుల ఉజ్వల గ్యాస్‌లు పంపిణీ



రామాపురం, డిసెంబరు 1, ప్రభాతవార్త: వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో హెల్త్ కార్డులు ఉజ్వల గ్యాస్ కనెక్షన్లను ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి వినోద్‌కుమార్, ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ సీవీ సుబ్బారెడ్డిలు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు శుక్రవారం రామాపురం మండలంలోని హసనాపురం, రాచపల్లి గ్రామంలోని సచివాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు ఆంజనేయులు, వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో హైదర్‌వల్లీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అభివృద్ధిపై వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో లబ్ధిదారులకు వివరించారు. ప్రధాని ఆరోగ్య యోజన హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. దేశంలోనే అతిపెద్ద ఇన్సూరెన్స్ పథకం పీఎంజేఏవై అని ఈ ఇన్సూరెన్స్ వల్ల ప్రతీ కుటుంబానికి ఐదు లక్షల బీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరం నిర్వహించి 200 మందికి చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. అలాగే మంచి పౌష్టికాహారం నిమిత్తం రూ.500 వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని మరియు దాతల సహకారంతో టీబీ రోగులను దత్తత తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆంజనేయులు, వెంకటరెడ్డి, వైద్యాధికారి వినోద్‌కుమార్, ఈఓపీఆర్డీ ఉషారాణి, అన్ని శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ రహిత సమాజం కోసం కలిసి రండి

### - మెడికల్ ఆఫీసర్ అనుపమ




తంబళ్లపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త : ప్రాణాంతకమైన ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోసువారిపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ అనుపమ, సీహెచ్‌వో సుమతిలు కోరారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కోసువారిపల్లె పురవీధుల్లో హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా తంబళ్లపల్లెలో సీహెచ్‌సీ మెడికల్ అధికారి వెంకటరామయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు, వైద్య సిబ్బంది క్రాస్ రోడ్డులో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.స్టీపెన్, కౌన్సిలర్ చంద్రశేఖర్, ఎల్‌టీ బాలాజీ, పీహెచ్ఎన్ సుమలత, ప్రిన్సిపల్ శేఖర్‌రెడ్డి, సూపర్‌వైజర్లు అమరావతి, జగదీష్, కృష్ణా నాయక్, కృషి సంస్థ సభ్యులు కళావతి, సావిత్రి, సునీత, ప్యారీ, వసంత, నాగరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ జన్మదిన వేడుకలు



తంబళ్లపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండల కేంద్రంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు స్థానిక టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. హరిత సర్కిల్‌లో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ఫ్లెక్సీ ముందు భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. మాజజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ మరో మారు ఎమ్మెల్యేగా గెలిచి ఉన్నత స్థాయికి ఎదిగి నిరుపేద ప్రజల సేవ చేయాలని ఆకాంక్షించారు. తెదేపా వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యువత అధ్యక్షుడు గంగరాజు, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు, గట్టుమీద శంకర్‌రెడ్డి, యువత నరసింహులు, మ్యూజికల్ శివ, నర్సరీ శివ, వెంకటరెడ్డి, సుబ్రమణ్యం, రామ్మోహన్‌రెడ్డి, వేమారెడ్డి, కోటకొండ రెడ్డప్పరెడ్డి, గోపిదిన్నె సుధాకర్, కొటాల సుధాకర్, వీరాంజనేయులు, అల్లావుద్దీన్, నారాయణ, మూలపల్లి మల్లి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగర్ జల వివాదం కావేరి జల వివాదంగా జఠిలం కాకముందే కేంద్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలి



**కడప వైద్యవిభాగం, డిసెంబరు 1, ప్రభాతవార్త:** సాగర్ జల వివాదం, కావేరి జల విదంగా జఠిలం కాకుండా కేంద్ర ప్రభుత్వం సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ తెలిపారు. తెలంగాణ రెండు సార్లు అధికారం చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ జరిగిన ఎన్నికల్లో అధికారం కోల్పోయే పరిస్థితి ఉన్నట్లు పలు సర్వేలు తెలుపుతున్నాయి. ఇదిలా ఉండగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం అకస్మాత్తుగా ఎన్నికల గంటల ముందు సాగర్ డ్యాం వద్దకు పోలీసు బలగాలను పంపించి కుడి కాలువ 13 క్రస్ట్ గేట్లను తెరిపించి నీటిని విడుదల చేయించారు. సాగర్ జల వివాదం కావేరీ జల వివాదంలా ఇరు రాష్ట్రాల్లో సున్నితంగా మారి వివాదాస్పదంగా మారక ముందే జోక్యంచేసుకొని కేంద్రప్రభుత్వం పరిష్కరించా లన్నారు.

## 4న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ



## వెంకటేశ్వర స్వామి కల్యాణం

**కడప వైద్యవిభాగం, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ఈనెల 4వ తేదీ సోమవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వసంతోత్సవం, శోభాయాత్ర గ్రామోత్సవం కల్యాణోత్సవం కడప కళాక్షేత్రంలో జరుగుతుందని గోవింద మాల భక్త బృందం ఎన్.శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, రామాంజులు తెలిపారు. శుక్రవారం స్థానిక పాత బస్టాండులోని ఆంజనేయస్వామి గుడికి సంబంధించిన సమావేశ హాలులో విలేకరులతో మాట్లాడారు. కడప హౌసింగ్ బోర్డు రామాలయం నుంచి 108 సుమంగళి కలశాలతో శోభాయాత్ర కళాక్షేత్రం వరకు ఉంటుందన్నారు. ఏకాంత సేవ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం బెంగళూరు నగర వాస్తవ్యులు శ్రీమాన్ మురళీకృష్ణ భట్టార్, శ్రీమాన్ సుందర కృష్ణ బట్టార్ వారిచే నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ప్రతి రైతు పంట నమోదు



## చేయించుకోవాలి

**పెండ్లిమర్రి, డిసెంబరు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తసంగటిపల్లెలో మండల వ్యవసాయాధికారి పర్యవేక్షణలో రబీ సీజన్‌కు సంబంధించిన పంటల నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవో బ్లెస్సీ మాట్లాడుతూ ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలని తద్వారా ంరైతులకు కలిగే ప్రయోజనాలు వివరించారు. 0 వడ్డీ, ప్రభుత్వ రాయితీ తదితర ప్రభుత్వ పథకాలు అందాలంటే ఈ పంట నమోదు కచ్చితమన్నారు. ఇప్పటికే పలు సలహాలు, సూచనలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. సర్వే నంబరులో ఏ పంట వేస్తున్నారోముందుగారైతులకు తెలియజేస్తున్నామని పంట నమోదు తప్పక చేయించుకోవాలని కౌలు రైతులకు కూడా సూచించారు. పంట నమోదుకు ఈకేవైసీచేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఏవసంత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం

**ప్రొద్దుటూరు క్రైం, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు పట్టణంలోని ధ్రితి హాస్పిటల్ నందు శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరం నందు ఇంటర్ వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.వెంకట చెంచయ్య, డా.అనూష వల్లంకొండ, డా.కీర్తిరెడ్డిలు ఉచితంగా ఓపీ చూడడం జరుగుతుందన్నారు. షుగర్, బీపీ పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని

## ఉపాధి హామీ పనులను నిష్పక్షపాతంగా చేపట్టాలి

**- ఈజీఎస్ డైరెక్టర్ చిన్న తాతయ్య**



ఓబులవారిపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త: రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పలు పంచాయతీలలో ఉపాధి హామీ పనులను డ్వాక్రా గ్రూపులను అందులో పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం రాష్ట్ర ఉపాధి హామీ డైరెక్టర్ చిన్న తాతయ్య చిన్నరాజుపోడు, కోడూరు ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను పరిశీలించి ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని ఎటువంటి అవకతవకలకు అవినీతికి పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డ్వాక్రా మహిళలు గ్రూపుల ద్వారా అభివృద్ధి చెందాలని పొదుపు చేయించి ఏవైనా చిరు వ్యాపారాలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు సరైన గిట్టుబాటు కూలీ వస్తోందా లేదా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయరావు, ఏపీ ఈసీ వెంకటేష్, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణపై ఆదిత్య డిగ్రీ విద్యార్థుల ర్యాలీ



బి.కొత్తకోట, డిసెంబరు 1, ప్రభాతవార్త: బి.కొత్తకోట నగర పంచాయతీలోని ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధి నివారణకు బి.కొత్తకోట నగర పంచాయతీ పురవీధుల్లో భారీ ర్యాలీ చేపట్టారు. హెచ్ఐవీ వ్యాప్తిని అరికడదాం, ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మాణానికి కృషి చేద్దాం, సంఘాలను నడిపించనివ్వండి అనే ప్లకార్డులు చేత పట్టి నినాదాలతో హోరెత్తించారు. జ్యోతి బస్టాండు నుంచి సర్కిల్లో మానవహారం ఏర్పడి ఎయిడ్స్ రహిత సమాజం నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డా.కిరణ్‌కుమార్, ప్రిన్సిపల్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజేంద్ర నాయక్, డా.ఆరీపుల్లా, డా.ప్రవీణ్, ఎల్టీ లక్ష్మీకాంత్, రియాజ్, ఎల్లయ్య, శ్రీనివాసులు, కృషి సంస్థ సభ్యులు భారతి, మంజుల, ఉమాదేవి, గంగారత్నం, హేమ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరసతోపులో వై నీడ్స్ సీఎం జగన్‌కు బ్రహ్మరథం



తంబళ్లపల్లె, డిసెంబరు 1, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీలో శుక్రవారం వై నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుదాకర్‌రెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వరలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోటిరెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంపీటీసీలు సరోజమ్మ, కరీం, సింగల్‌విండో అధ్యక్షుడు భార్గవ్‌రెడ్డి, బీసీ నాయకుడు రామ్మూర్తి, ఏపీఎం గంగాదర్, ఏపీవో అంజనప్ప, భవానీ శంకర్, కార్యదర్శి సోమశేఖర్, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న బిజెపి ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి

## ఎంపిడివో ఆధ్వర్యంలో విక్షిద్ భారత్ సంకల్ప యాత్ర



ఖాజీపేట, డిసెంబర్ 1ప్రభాతవార్త: మండల పరిధిలోని చమ్మలపల్లె పంచాయతీలో శుక్రవారం విక్సిట్ భారత్ సంకల్ప యాత్ర కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి హాజరై మాట్లాడుతూ కేంద్రం నుంచి వచ్చే నిధులను విక్సిట్ భారత్ సంకల్ప యాత్ర వా ్యన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిండం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గ్రామంలో పలు సమస్యలను ప్రజలు ఆమె దృష్టికి తెచ్చారు. రేషన్ ఇచ్చే వ్యాన్‌పై నరేంద్రమోడీ ఫోటో ఉండాలని ఎండివో దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట ఎంపిడివో, చమ్మలపల్లె సచివాలయ స్టాఫ్, బిజెపి, మైదుకూరు కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు, మండల ఎస్సీ అధ్యక్షుడు ఉదయ్, పంచాయతీ సెక్రటరీలు, ఆశావర్కర్లు, డాక్టర్లు, సచివాలయ సిబ్బంది, బిజెపి మండలాధ్యక్షుడు అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాలో 44 లక్షలు విలువ చేసే మొబైళ్లు రికవరి

### తక్కువ ధరకు వస్తాయని మొబైళ్లు కొంటే జైలుకే డిఎస్‌పి విఎన్‌కె చైతన్య



రాజంపేట అర్బన్, డిసెంబరు 1 ప్రభాతవార్త అన్నమయ్య జిల్లాలో ఇటీవల కాలంలో చరిక గురైన 44 లక్షలు విలువ చేసే మొబైల్‌ను రికవరి చేసినట్లు రాజంపేట డిఎస్‌పి విఎన్‌కె చైతన్య వివరించారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి కృష్ణారావు ఆదేశాల మేరకు మొబైల్ రికవరి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. 200 మొబైల్ ఫోన్లను ఇప్పటివరకు రికవరి చేసినట్లు పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 3 విడతలుగా ఇప్పటివరకు 1.50 కోట్ల విలువ చేసే 774 మొబైళ్ల రికవరి అయినట్లు వెల్లడించారు. మొబైల్ ఎవరు పోయిన వెంటనే ప్రత్యేక యాప్‌ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు. ప్రజలు వేల రూపాయలు విలువ చేసే మొబైళ్ల తక్కువ ధరకు వస్తున్నాయని ఎలాంటి బ్లిఉ లేకుండా కొనుగోలు చేస్తే ఇబ్బందులు పడతారని పేర్కొన్నారు. ఈ విధంగా పలువురు నుంచి మొబైళ్ల రికవరి చేశామన్నారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకుంటే 8688830012 నంబరుకు వాటా ్సప్ ద్వారా ఫిర్యాదు చేయాలని వెల్లడించారు. సమావేశంలో రాజంపేట అర్బన్ సిఐ మద్దెయ్య ఆచారి, రూరల్ సిఐ మంజునాథ్‌రెడ్డి, అర్బన్ ఎస్ఐ లక్ష్మీప్రసాద్‌రెడ్డి, సైబర్ ఎస్ఐ బాలక్రిష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంలో వినూత్నంగా ర్యాలీ

### ముందు జాగ్రత్తే ఎయిడ్స్‌కు మందుర్యాలీ ప్రారంభించిన ఆర్‌డిఒ రామక్రిష్ణారెడ్డి



రాజంపేట అర్బన్, డిసెంబరు 1 ప్రభాతవార్త ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా రాజంపేటలో వైద్య, ఆరోగ్యశాఖ వినూత్నంగా ర్యాలీ చేపట్టింది. వర్షానికి గొడుగు రక్ష, ఎయిడ్స్‌కు తొడుగు రక్ష అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీని ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఒ డాక్టర్ చిన్నిక్రిష్ణ, డాక్టర్ సౌజన్య, డాక్టర్ వికాస్, డాక్టర్ అశోక్, సూపర్‌వైజర్ జయప్రకాష్, శివరాం, జగన్, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ మండల కమిటి ఎన్నిక




రాజంపేట అర్బన్, డిసెంబరు 1 ప్రభాతవార్త రాజంపేట మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షునిగా నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి కె.శివయ్య, కోశాధికారిగా కె.రామచంద్ర ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ మాట్లాడుతూ నూతన కార్యవర్గం ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటాన్ని నిర్వహించారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలపై గళం విప్పాలని పిలుపునిచ్చారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్ మళ్ళీ సిఎం కావాలి



కురబలకోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త: సంక్షేమ పథకాలు కొనసాగాలంటూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎంపిపి దస్తగిరిసాబ్, సర్పంచ్ ఆర్‌కె.క్రిష్ణారెడ్డిలు అన్నారు. శుక్రవారం కనసానివారిపల్లె సచివాలయంలో జగన్ ఏపి మళ్ళీ ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే జగనన్న ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 90శాతం నెరవేర్చారని తెలిపారు. ప్రభుత్వ పథకాలు యదావిధిగా కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో జగన్‌కే మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడిఒ దిలీప్‌కుమార్, గ్రామ సచివాలయ సిబ్బంది, ఎంపిటిసిలు, ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో నాణ్యత లోపించరాదు

**- మున్సిపల్ కమిషనర్ మనోహర్**



బి.కొత్తకోట, డిసెంబరు 1, ప్రభాతవార్త: బి.కొత్తకోట నగర పంచాయతీలో కొనసాగుతున్న మురికి నీటి కాలువ నిర్మాణాల్లో నాణ్యత లోపించరాదని నగరపాలక కమిషనర్ మనోహర్ సూచించారు. శుక్రవారం ఆయన బి.కొత్తకోట నగర పంచాయతీ కొత్తపేటవీధిలో జరుగుతున్న డ్రైనేజీ పనులను పరిశీలించారు. పనుల నిర్వహణపై కమిషనర్ కాంట్రాక్టులకు పలు సూచనలు, సలహాలు సూచించారు. గతంలో బి.కొత్తకోట నగర పంచాయతీలోని పలు వీధుల్లో పారిశుద్ధ్యం లోపించి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యపై స్థానిక నగర పంచాయతీలోని ప్రజలు డ్రైనేజీ సమస్యపై గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకుల ద్వారా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సమస్యలపై వెంటనే స్పందించి డ్రైనేజీ నిర్మాణాలకు యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేయడంతో పాటు శరవేగంగా డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు బి.కొత్తకోట నగర పంచాయతీలో మురికినీటి కాలువల నిర్మానాల పనులు వేగం పెంచుకున్నాయి. డ్రైనేజీ సమస్య పరిష్కారం కావడంతో స్థానిక వైకాపా ప్రజా ప్రతినిధులు, అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. నగర పంచాయతీ మొత్తం మురికి నీటి నిర్మాణాలు పూర్తయితే బికొత్తకోట నగర పంచాయతీ సుందర నగరంగా మారడం ఖాయమని స్థానిక ప్రజలు విశ్లేషిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



మదనపల్లె, డిసెంబర్ 1 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం ఆపార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో పలువురు చేరారు. రూరల్ మండలంలోని సిటిఎం గ్రామ పంచాయితీ, సిటిఎం-1, 2 గ్రామాల పరిధిలోని దుబ్బిగానిపల్లె, కొత్తవారిపల్లె గ్రామాలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎంపిటిసి కె.నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ అక్కులప్ప, సోమశేఖర్, శరత్‌కుమార్‌రెడ్డి, రవి, సురేష్, రామాంజులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రెడ్డిసాహెబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధానాలపట్ల ఆకర్షితులై వారు పార్టీలో చేరినట్లు తెలిపారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేంద్రరెడ్డి, ఎస్‌కె.బాషా, మహబూబ్‌పీర్, పాలేటి తదితరులు పాల్గొన్నారు.

### లైసెన్స్ లేని ట్రాక్టర్ సీజ్

రామాపురం, డిసెంబరు 1, ప్రభాతవార్త: కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలంలోని గంగనేరు రోడ్డు సమీపంలో ఎలాంటి లైసెన్సు లేకుండా అక్రమంగా తిరుగుతున్న ట్రాక్టరును శుక్రవారం రాయచోటి బ్రేక్ ఇన్‌స్పెక్టర్ సుబ్బరాయుడు సీజ్ చేసి రామాపురం పోలీసులకు అప్పగించినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రాక్టరు, ట్రాలీతో వంగిమల్ల వెళ్తుండగా జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

## చంద్రబాబును కలసిన తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు



మదనపల్లె, డిసెంబర్ 1 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు శుక్రవారం తిరుమలలో కలిశారు. చంద్రబాబునాయుడుతిరుమ శ్రీవారి దర్శనానికి విచ్చేసిన సందర్భంగాఆయనను కలసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఆయనతో పాటు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు ఆర్‌జె.వెంకటేష్, సురేంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆడుదాం ఆంధ్రారాష్ట్ర క్రీడల్లో పాల్గొనండి వైస్ ఎంపిపి రమణారెడ్డి

రామసముద్రం, డిసెంబర్ 1 ప్రభాతవార్త :



ఆడుదాం రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో యువతి, యువకులు పాల్గొని క్రీడాప్రతిభను చాటాలని మండల వైస్ ఎంపిపి రమణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రరాష్ట్ర క్రీడా స్థాయి పోటీల్లో యువతీ, యువకులు పాల్గొని సత్తా చాటాలన్నారు. ఇందులో కబ్బడి, వాలీబాల్, క్రికెట్, కోకో, బ్యాట్‌మెంటన్ పోటీలు ఉంటాయన్నారు. కావున క్రీడలపై ఆసక్తి కలిగిన యువతీ, యువకులు పాల్గొనాలని సూచించారు.

### కర్నాటక మద్యం అరికట్టడంలో అధికారులు విఫలం సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు

మొలకలచెరువు, డిసెంబర్ 1 ప్రభాతవార్త : మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో కర్నాటక మద్యం అరికట్టాల్సిన అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ప్రజలు, ప్రజాప్రతినిదులను మద్యంపై నిలదీస్తున్నట్లు చౌడసముద్రం సర్పంచ్ రాంబాబు ధ్వజమెత్తారు. మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి సాయిలీల ఉమామహేశ్వర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ అశ్విని, తహశీల్దార్ శ్రీనివాసులు, జడ్పిటిసి మోహన్‌రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ మాధవరెడ్డి, వైస్ ఎంపిసి మల్లికార్జున, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రజనీ సురేంద్ర, గౌరీశంకర్‌రెడ్డి, పిఆర్ ఏఈ అనిత, ఎంఈఓ వెంకటరమణ, ఏఓ లీలాకుమారి, విద్యుత్ ఏఈ రామ్‌లక్ష్మన్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయకన్వీనర్లు అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీల సమ్మెకు ఏఐటియుసి మద్దతు

మదనపల్లె, డిసెంబర్ 1 ప్రభాతవార్త : అంగన్‌వాడీలు చేపడుతున్న నిరవధికసమ్మెకు ఏఐటియుసి సంపూర్ణ మద్దతు ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, తోపు క్రిష్ణప్పలు తెలిపారు. శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంచుతామన్న ముఖ్యమంత్రి మాటా తప్పారన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ఈనెల 8నుంచి చేపట్టే సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతామన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఖాదర్‌బాషా, ముబారక్, సహదేవ, రెడ్డప్ప, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌పై ఆర్డీఓకు ఫిర్యాదు



మదనపల్లె, డిసెంబర్ 1 ప్రభాతవార్త : బి.కొత్తకోట తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ ఎంఎస్.మురళికి సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఆయన ఆర్డీఓకు తహశీల్దార్‌పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.కొత్తకోట మండలం రెవెన్యూగ్రామం సర్వేనెంబర్ 427బి-2బి నందు ఉన్న ఖాతానెంబర్లతో రైతులకు పాసుపుస్తకాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం నుండి రైతుబరోసా సైతం జమ అవుతోందన్నారు. వ్యవసాయ రుణాలు సైతం పాసుబుక్కులపై రైతులు పొందారన్నారు. అయితే తహశీల్దార్ భూకబ్జాదారులతో కుమ్ముక్కై రికార్డులు పరిశీలించకుండా నకిలీ వన్‌బీతో ఇతరులకు ఖాతానెంబర్ సృష్టించి వన్‌బి మంజూరు చేయడం భావ్యం కాదన్నారు. నకిలీవన్‌బి సృష్టించిన తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

## అసోసియేషన్ స్థలంపై ఆరోపణలు చేయడం తగదు

### మున్సిపల్ వైస్‌చైర్మెన్ జంకాచలపతి

మదనపల్లె, డిసెంబర్ 1 ప్రభాతవార్త :




ప్రభుత్వం మంజూరు చేసిన లారీ అసోసియేషన్ స్థలంపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదంటూ మున్సిపల్ వైస్ ఛైర్మెన్, లారీ అసోసియేషన్ నాయకులు జింకా చలపతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో లారీ అసోసియేషన్ సభ్యులతో కలసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రెండు రోజుల క్రితం లారీ అసోసియేషన్ స్థలంకు సంబంధించిన ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం భావ్యం కాదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే అసోసియేషన్ సభ్యులు ధరఖాస్తు చేసుకుంటే ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రభుత్వం స్థలాన్ని మంజూరు చేసిందన్నారు. అంతేకాని ఆ స్థలంకు సంబంధించి ఎలాంటి నిబంధనలు అతిక్రమించలేదన్నారు. వేలాది మంది లారీ అసోసియేషన్ తరపున జీవనం పొందుతున్నారన్నారు. కొందరు లారీ అసోసియేషన్ స్థలంకు సంబంధించి ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్‌రెడ్డి, సుధాకర్‌నాయుడు, ఖలీం, ప్రసాద్‌రెడ్డి, షౌకత్‌అలీ, అన్సర్, అసన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఉలపాడులో జగనన్నే ఎందుకు కార్యక్రమం



రామసముద్రం, డిసెంబర్ 1 ప్రభాతవార్త: మండలంలోని ఊలపాడు పంచాయితీలో జగనన్నే ఎందుకు కావాలంటే అన్న కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఎంపిపి కుసుమకుమారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర పురోభివృద్ధి సాధించాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, నందరెడ్డి, గెవెన్న, రాధారెడ్డి, భాస్కర్‌రమణ, ఈఓఆర్‌డి చంద్రశేఖర్‌రెడ్డి, పిఎస్, రామక్రిష్ణ, వెటర్నరీ రమేష్, పక్రుద్దీన్, తిమ్మయ్య, రెడ్డివీరేగౌడు, షర్మిల, సోము, శ్రీనివాసరెడ్డి, జయమ్మ, శివ, కిరణ్ వెంకటరెడ్డి, పెద్దబయ్య, సుబ్రమణ్యం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ఎన్‌సిసి క్యాడెట్ ప్రతిభ



కురబలకోట, డిసెంబర్ 1 ప్రభాతవార్త : మిట్స్ కళాశాలలోని ఎన్‌సిసి విభాగంకు చెందిన లోహితరెడ్డి, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో బిటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న క్యాడెట్ సికింద్రాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఇంటర్ గ్రూప్ పోటీలలో ప్రతిభ కనపరచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. తిరుపతి ఎన్‌సిసి గ్రూపు నుంచి ఎంపికైన ఈ క్యాడెట్ ఇందులో ఫ్లాగ్ ఏరియాలో మూడవ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. ఈ క్యాడెట్‌ను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్, ఎన్‌సిసి లెఫ్టినెంట్ డాక్టర్ నవీన్‌కుమార్ అభినందనలు తెలిపారు.

## నిమ్మనపల్లెలో ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

నిమ్మనపల్లె, డిసెంబర్ 1 ప్రభాతవార్త: ప్రపంచ ఎయిడ్స్ సందర్భంగా మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో వైద్యాధికారి రమేష్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల్లో ఆరోగ్య సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్‌పై ర్యాలీలో పేకార్డులు పట్టుకొని ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలని, ఎయిడ్స్ ప్రాణాంతకవ్యాధి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలు, పాల్గొన్నారు.

## ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ



రామసముద్రం, డిసెంబర్ 1 ప్రభాతవార్త: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ ఆరోగ్య రక్షణ పద్దతులు పాటిద్దాం ఎయిడ్స్ నివారిద్దాం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళీధర్, ఎన్ఎస్ఎస్ అధికారి సత్యనారాయణస్వామి, రవీంద్ర, నాగరాజు, భవాని, వేదవతి, శివ, చిరంజీవి, ప్రభుత్వాసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన

పోరుమామిళ్ల ,డిసెంబర్ 1 ప్రభాతవార్త : ఎయిడ్ ్స వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని క్రిష్ణ శారద ప్రిన్సిపాల్ జయప్రద పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని గాంధీ బొమ్మ విగ్రహ ంనుంచి ఆర్టీసీ బస్టాండు వరకు శాంతి ర్యాలీనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు హెచ్ఐవీ వ్యాధి ప్రభలకుండా జాగ్రత్తలు వహించాలని ప్రజలలో హెచ్ఐవి సంక్రమించే మార్గాలపైన అవగాహన కల్పించాలని, హెచ్ఐవితో జీవించేవారి పట్ల వివక్ష చూపరాదని, హెచ్ఐవీ అంటువ్యాధికాదని, అంటించుకునే వ్యాధి అన్నారు. అలాగే ఇది ప్రాణాంతకం కాదన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మోహన్‌రెడ్డి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్లుగా లోమడ రఫీ, రామిశెట్టి చంద్రమోహన్‌లు

రాయచోటి రూరల్, డిసెంబరు 1, ప్రభాతవార్త: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగంలో రాయచోటి ఏరియా హాస్పిటల్‌లో రక్తనిల్వ కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్లుగా పనిచేస్తున్న లోమడ రఫీ, రామిశెట్టి చంద్రమోహన్ ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్లుగా ప్రశంసా పత్రాలు అన్నమయ్య జిల్లా వైద్యాధికారి కొండయ్య మరియు అడిషనల్ డా.శైలజల ఏతుల మీదుగా అందుకోవడం జరిగిందన్నారు.ఈసందర్భంగాల్యాబ్ టెక్నీషియన్లు మాట్లాడుతూ ఈ ప్రశంసా పత్రాలతో మాకు మరింత బాధ్యత పెరిగిందన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రజా చైతన్య ర్యాలీ

రాయచోటి రూరల్, డిసెంబరు 1, ప్రభాతవార్త: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సాదిద్దాం సాదిద్దాం ఎయిడ్స్ రహిత సమాజాన్ని సాధిద్దాం, ఎయిడ్స్ అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని పలు నినాదాలు చేశారు. అనంతరం యండపల్లి ఆసుపత్రి భవనంలో కిల్కారి సమావేశం నిర్వహించి కిలల్కారి రీజనల్ అధికారి ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. సమావేశంలో డా.శారద, సూపర్‌వైజర్లు వెంకటేశ్వరరెడ్డి, రమణమ్మ, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, ఖాదర్ బాషా, సీహెచ్‌వో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఎన్‌జీవో కాలనీలో అయ్యప్పస్వామి అంబలం పూజ



కడప వైద్యవిభాగం, డిసెంబరు 1, ప్రభాతవార్త: కడప నగరం ఎన్జీవో కాలనీలోని నల్లరాతిమిద్దె వెనక వీధిలో కడప జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గురుస్వామి పోకల వెంకటయ్య ఆధ్వర్యంలో వారి ఇంటి వద్ద అయ్యప్ప స్వామి అంబలం పూజ అంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం 6 గంటల నుంచి ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి అంబల పూజ అంగరంగ వైభవంగా జరగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాయచోటి, డిసెంబరు 1, ప్రభాతవార్త: రాయచోట్టి పట్టణం ట్రంక్ రోడ్డు వద్ద ద్విచక్ర వాహన చోదకుడు నాసిర్(17) వెళ్తూ అదుపు తప్పి కిందపడ్డాడు. ఆ సమయంలో బస్సు అతనిపైకి టైరు ఎక్కడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న ట్రాఫిక్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు రాయచోటి పట్టణం మహబూబ్‌నగర్‌లో నివాసం ఉంటూ ద్విచక్ర వాహన మెకానిక్‌గా పని చేస్తున్నట్లు వారి తల్లిదండ్రులు తెలిపారు. ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఎస్సై రఫీ పేర్కొన్నారు.

### ఘనంగా డైరెక్టర్ సిందూర



### నారాయణ జన్మదిన వేడుకలు

రాయచోటి, డిసెంబరు 1, ప్రభాతవార్త: పట్టణంలోని బోస్‌నగర్‌లో గల నారాయణ పాఠశాలలో శుక్రవారం నారాయణ పాఠశాలల డైరెక్టర్ పి.సిందూర నారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం శంకర్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో మంచి విద్యా బోధన, క్రమశిక్షణ ఉందని అందుకు కారకులైన సిందూర నారాయణ కృషి ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ,

